నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కర్నూలు | నంద్యాల
బుధవారం | 29 మే 2024 | పేజీలు 8



అల్లర్లు సృష్టిస్తే చట్టపరంగా

## కఠిన చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కౌంటింగ్ రోజున, కౌంటింగ్ ఫలితాల అనంతరం ఎవరైనా అల్లర్లు సృష్టించినా, హింసకు ప్రేరేపించినా చట్టపరంగా తీసుకోవాల్సిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన హెచ్చరించారు. మంగళవారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీ వద్ద కౌంటింగ్ రోజున, కౌంటింగ్ ఫలితాల అనంతరం ఎవరైనా అల్లర్లు సృష్టించినా, హింసకు ప్రేరేపించినా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు బలగాలు తీసుకునే చర్యలపై మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు అనంతరం ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక చర్యలు చోటు చేసుకున్న ఎటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనే దాని మీద కళ్ళకి కట్టినట్టు మాక్ డ్రిల్ ద్వారా చూపించడం జరిగిందని, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల ధన, మిగతా 2లో



ముక్కమల్ల మధ్య పాఠశాల భవనం

## నత్తనడకన నాడు-నేడు పనులు

- కొద్ది రోజుల్లో పాఠశాలలు ప్రారంభం
- నేటికీ పూర్తికాని పాఠశాలల పనులు
- ప్రభుత్వ లక్ష్యాలను నీరుగారుస్తున్న అధికారులు

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను సుందరీకరణ చేసి సకల సదుపాయాలను కల్పించి పేద, మధ్యతరగతి విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు అడుగులు వేయాలని ఉన్నత లక్ష్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి నాడు-నేడు పనులను ప్రభుత్వం చేపట్టింది. ఈ క్రమంలో మొదటి విడతగా బండి ఆత్మకూరు మండలంలోని కొన్ని గ్రామాలలోని పాఠశాలల్లో నాడు-నేడు పనులను పూర్తి చేశారు. రెండవ విడతగా ప్రభుత్వం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు నాడు-నేడు మిగతా 2లో

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు

## అన్ని ఏర్పాట్లు

- లెక్కింపుకు రాజకీయ పార్టీలు సహకరించాలి
- నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు



రాజకీయ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్‌లు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు-2024 ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి లెక్కింపు నిర్వహణకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్‌జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మశీ మిగతా 2లో

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

తెలుగువారి

## గుండెచప్పుడు యన్.టి.ఆర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** తెలుగువారి ఖ్యాతిని దశదిశాలా వ్యాపింపజేసిన తెలుగువారి గుండెచప్పుడు నందమూరి తారక రామారావు అని ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 101వ జన్మదిన వేడుకలను జిల్లా పార్టీ కార్యాలయంలో కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు ఆకెపోగు ప్రబాకర్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీ సంజీవ్ కుమార్, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు, కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి టి.జి భరత్, ఎంపీ అభ్యర్థి బస్తిపాడు నాగరాజు, విద్యా సంస్థల అధినేత మిగతా 2లో



మిగతా 2లో

దీపాలు వెలగవు..

## అంధకారంలో చివరి కాలనీలు..

**పెద్దకడుబూరు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా. పెద్దకడుబూరు మండలంలోని పలు గ్రామాల చివరి కాలనీలో రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో చివరి కాలనీలన్ని అంధకార మయంగ మారుతున్నాయిని అయాగ్రామా చివరి కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గంగులపాడు. రాగిమాన్ దోడ్డి. దోడ్డిమేకల. పెద్దకడుబూరు. తారాపురం. కల్లుకుంట. మేకడోనా. కంభళదహాల్. కంభళదిన్నే. బాపులదోడ్డి. చిన్నతుంభళం తదితర గ్రామాలలో చివరి కాలనీలో వీధి దీపాలు వెలగక పోవడం వలన ప్రజలు మరింత ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో వృద్ధులు చిన్న పిల్లలు రోడ్డుపైకి రావాలన్న ఎక్కడ విషపురుగు. కుక్క. విషసర్పాల కాటుకు గురి కావాల్సి వస్తోందనని వారు భయబ్రాంతులకు గురవుతున్నామన్నారు. అలాగే వర్షకాలంలో మరింత దుర్భర పరిస్థితి ఏర్పడితుంద న్నారు. చివరికాలనిలలో నివాసం ఉంటున్న కొందరు గ్రామ పంచాయతీ సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి లకు వీధిదీపాలు వేయమని కోరిన ఏఒక్కరు పట్టించుకోవడం లేదని విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఎంపిడిఓ. గ్రామసర్పంచులు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు వెంటనే జోక్యం కల్పంచుకొని వీధిదీపాలు వెలిగించేటట్లు చూడాలని పలువురు గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

సూర్య



# నత్తనడకన నాడు-నేడు పనులు

(మొదటిపేజీ తరువాయి)



సింకు పనులు పూర్తికాని దృశ్యం

పనులు మాత్రం అధికారుల నిఘా నిద్ర పోవడంతో సంవత్సరం కాలమైనా నేటికీ 60శాతం పనులు పూర్తికాక పోవడం శోచనీయం. నాడు-నేడు పనులకన్నా నత్తే నయమని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొద్దిరోజుల్లో పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. ఎంతో ఆశగా విద్యార్థిని, విద్యార్థులు మా పాఠశాల భవనాలు ఎంతో సుందరీకరణగా ఉంటాయని ఆశపడితే వారికి నిరాశే ఎదురు కానుంది. బండి ఆత్మకూరు మండలంలో జరిగే నాడు-నేడు పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ లక్ష్యం చాలా గొప్పది కానీ అధికారుల అంతులేని నిర్లక్ష్యం ఎంతో గొప్పగా కనిపిస్తోంది. మండలంలో జరిగే నాడు-నేడు పనులను సంబంధిత అధికారులు పూర్తిగా గాలికి వదిలివేయడంతో, పర్యవేక్షణ మరువడంతో పాఠశాలల వైభవం అర్ధాంతరంగా నిలిచిపోయే స్థితి ఏర్పడింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు పలుసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం. ఈ క్రమంలో మండలంలోని విద్యాశాఖాధికారులు వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

## స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ



**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :** కర్నూలు పట్టణం గాయత్రి ఎస్టేట్ లోని అమృత హాస్పిటల్ నందలి స్కానింగ్ కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వై . ప్రవీణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రం నందు క్రమంతప్పక ఫారం - ఎఫ్ రిపోర్ట్స్ PC & PNDT ఆన్లైన్ పోర్టల్ నందు అప్లోడ్ చేయాలని , లింగ నిర్ధారణ నేరం అని సూచించే బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు , అట్లు లేని యడల PC & PNDT చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. తదుపరి వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగే ప్రతి కాన్పు వివరాలను డెలివరీ రిజిస్టర్ లో సురక్షిత గర్భ స్రావాలు MTP \T MTP రిజిస్టర్ నందు మరియు అప్పుడే పుట్టిన బిడ్డకు ఇచ్చిన వ్యాది నిరోధక టీకాల వివరాలను టీకాల రిజిస్టర్ నందు తప్పని సరిగా నమోదు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా ఆసుపత్రిలో నిర్వహించే కాన్పు లలో మొదట వీలైనంత వరకు సాదారణ కాన్పు జరుగునట్లు ప్రయత్నం చేసి అలా కానియడల అప్పుడు మాత్రమే సిజేరియన్ కాన్పు నిర్వహించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన ఆసుపత్రులపై చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో DEMO ప్రమీలాదేవి , HEEO శ్రీనివాసులు , డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి , మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఐ చర్చిలో వీబీఎస్ విద్యార్థులకు ప్రేమ విందు

**కౌతాళం, మేజర్‌న్యూస్:** కౌతాళంలో ఫాస్టర్ జి.రెవరెండ్ జి.నందకుమార్, పాస్టర్ సతీష్ ఆధ్వర్యంలోవేసవి కాలపు ఒకేషనల్ బైబిల్ స్కూల్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఒక రోజు ప్రేమ విందు కౌతాళం దాట్ల యూత్ వారు ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథులుగా కౌతాళం వైసీపీ నాయకులు దాట్ల సుబ్బరాజు, గురు రాఘవేందర్‌రెడ్డి, గణపతిరాజు పాల్గొని అక్కడ ఉన్న విద్యార్థులకు ప్రేమ విందు వడ్డించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గురు రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వేసవికాలం సెలవుల్లో పిల్లలను ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో సంఘం వారు చేస్తున్న కార్యక్రమం చాలా మంచిదని, అలాగే పిల్లలు అల్లరితో కూడిన ఆటపాటలకు దూరంగా ఉండాలన్నారు. చిన్ననాటి నుంచి ఆధ్యాత్మికత అవలంభించుకోవడం చాలా మంచిదన్నారు. యువ నాయకుడు సుబ్బరాజు మాట్లాడుతూ మా నాన్న కృష్ణంరాజు ఈ సంఘం అంటే చాలా ప్రేమ అని చెప్పారు. అభివృద్ధిలో ఇక ముందు చర్చికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ సంఘం పెద్దలు, మహిళలు సండే స్కూల్ విద్యార్థులు, యవనస్థులు, సంఘస్థులు పాల్గొన్నారు. అలాగే వైసీపీ నాయకులు వీరేశప్ప, కుమార్‌రాజు, ఎంపీటీసీ రాజ అహ్మద్, సత్యగౌడ్, ఆనంద్, ఉపేంద్రగౌడ్, ఉలిగయ్య, జగదీష్, చాకలి లింగన్న, మూలేమని నరసింహులు, వసంత్గౌడ్, మోదీన్‌సాబ్, ఎన్టీఆర్ నగర్ ఆనంద్, వీరేష్‌బాబు, కాంతప్ప, జంబయ్య, మంజు, వెంకటేష్, రాము, సురేష్, వెంకన్న, జాన్, వైసీపీ సోషల్ మీడియా శివకుమార్ పాల్గొన్నారు.

# అల్లర్లు సృష్టిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు

(మొదటిపేజీ తరువాయి)

మాన, ప్రాణ నష్టం వాటిల్లకుండా చేపట్టే చర్యలను పోలీస్ లు మాక్‌డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారని కలెక్టర్ పేర్కొన్నారు. అల్లరి మూకలు ఘర్షణలకు దిగితే చర్యలు ఏ స్థాయిలో ఉంటాయో తెలిపేందుకే వాస్తవాన్ని తలపించే విధంగా పోలీసులతో మాక్ డ్రిల్ నిర్వహించామని తెలిపారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జూన్ 4 వ తేది ఓట్ల లెక్కింపు నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎదుర్కోనే చర్యల పై అవగాహన కల్పించేందుకు కర్నూలు కౌంటింగ్ కేంద్రమైన రాయలసీమ యూనివర్సిటి వద్ద మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు రోజు హింసాత్మక ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లలో భాగంగా తీసుకునే చర్యల పై ప్రజలకు మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించామన్నారు. చట్టవిరుద్ధంగా ఎవరైనా అల్లర్లు సృష్టించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. తొలుత పోలీసులు అల్లరి మూకల కల్పిత పాత్రలలో వేషం వేసి పోలీస్ ల మీద రాళ్లు విసిరినట్లు వేశారు. పోలీసులు మైక్ ద్వారా మీరు గుంపులు గుంపులుగా ఉన్నారని తక్షణమే చెదిరిపోవలని లేని పక్షంలో మీ పై భాష్పవాయువు ప్రయోగించాల్సి ఉంటుందని అల్లరి మూకలకి చెప్పినప్పటికీ అల్లరి మూకలు చెదిరిపోకుండా మరింత ఎక్కువగా రాళ్లు విసరడంతో ఆందోళనకారులపై పోలీసుల లాఠీ చార్జీ, తుపాకిలతో ఫైరింగ్, వజ్రా వాహానంతో ఫైరింగ్, భాష్పవాయువు ప్రయోగం చేశారు. అల్లరి చేసే అల్లరి మూకలను ఏ విధంగా సంఘటనా స్థలం నుంచి తరిమికొట్టాలో, విధ్వంసానికి ప్రయత్నించే వారిని అణచివేసి, పరిస్థితులను ఏ విధంగా అదుపులోకి



తీసుకొచ్చేందుకు ఎలా నడుచుకోవాలో, గాయపడిన వారికి చికిత్స అందించడం, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం వంటి సన్నివేశాలు కళ్ళకు కట్టినట్టు మాక్ డ్రిల్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు నాగరాజు, నాగబాబు, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ట్రైనీ డిఎస్పీ భావన, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలుగువారి గుండెచప్పుడు యన్.టి.ఆర్



(మొదటిపేజీ తరువాయి)

కె.వి సుబ్బారెడ్డి నాగేశ్వరరావు యాదవ్, నాగేంద్ర మహిళ అధ్యక్షురాలు ముంతాజ్ లతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్చేయడం, స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా తిక్కారెడ్డి హాజరైన నాయకులు మాట్లాడుతూ దేశానికి తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో తెలుగు దేశంపార్టీని స్థాపించి కేవలం 9 మాసాలలో అధికారాన్ని చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి కాంగ్రేసేతర ముఖ్య మంత్రిగా పదవీ భాద్యతలు చేపట్టి గిన్నీస్ పుస్తకములో చోటు సంపాదించరన్నారు అనునిత్యం బడుగు, బలహీన వర్గాల వారికోసం ఎంతో కష్టపడి వారి రాజకీయా, సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు దోహదపడ్డారనీ, సామాన్య ప్రజలకు తినడానికి తిండి, ఉండటానికి గూడు, కట్టుకోవడానికి బట్ట అనే నినాదంతో 2 రూపాయలకే కిలో బియ్యం 50 రూపాయలు, చీర దోవతి, పక్కా ఇల్లు ఇచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. మహనేతకు కేంద్రప్రభుత్వం భారత రత్న ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్పోరేటర్లు పరమేష్, యస్. అబ్బాస్, పద్మలతారెడ్డి, నాగరాజు యాదవ్, సోమిశెట్టి నవీన్, తిరుపాల్, డి.జేమ్స్, సంజీవలక్ష్మి, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, గున్నా మార్క్, హనుమంతరావు చౌదరి, బేతం కృష్ణుడు నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఆరోగ్యశ్రీలో అవినీతికి పాల్పడిన హాస్పిటల్స్‌కు నోటీసులు

**కర్నూల్ క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని కార్పొరేట్ హాస్పిటల్ యాజమాన్యం ఆరోగ్యశ్రీ లో అవకతకులకు పాల్పడిన ఐదు హాస్పిటల్స్ కు కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వై ప్రవీణ్ కుమార్ నోటీసులు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీని ప్రవేశపెడితే ఎక్కువ శాతం సిజరిన్లు చేయకుండానే చేసినట్టు అనవసరంగా సిజరిన్లు చేసి డబ్బులు దండుకున్నట్లు నిర్ధారణకు వచ్చిన ఆరోగ్యశాఖ అధికారులు గుర్తించ్చారు.వారికి మంగళవారం నోటీసులు అందజేశారు. నగరంలోని సిఎన్ఆర్, అమీలియా, సన్ రైజ్ గాయత్రి, కే ఎం హాస్పిటల్ లో ఎక్కువగా అవినీతికి పాల్పడినట్లు తేలడంతో అందుకు సంబంధించిన పూర్తి సమాచారం ప్రభుత్వానికి తెలియపరచాలని నోటీసులు అందజేసినట్లు కర్నూలు జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

కళాశాలలో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా లెక్కింపుకు సహకరించాలని కోరారు. ఆరు నియోజకవర్గాలకు సంబంధించి అసెంబ్లీ, పార్లమెంటుకు విడివిడిగా లెక్కింపు నిర్వహిస్తామని ప్రతి నియోజకవర్గానికి 14 టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చేనెల 4వ తేదీ ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్లు, అరగంట అనంతరం ఈవీఎంల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు వారి ఏజంట్ల నియామకంను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గాల వారీగా కౌంటింగ్‌త కేంద్రాల్లోకి వెళ్లేందుకు సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌంటింగ్‌త హాలులో ప్రతి రౌండ్‌కు ఏ అభ్యర్తికి ఎన్ని ఓట్లు వచ్చాయనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శించేందుకు వీలుగా బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు తవివరించారు. పార్టీల ఏజంట్లు తుదయం 6.30లోపు ఓట్ల లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా అంతటా 144వ సెక్షన్ అమలులో ఉంటుందని ఎలాంటి హింసాత్మక



హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు

సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా ప్రశాంత కౌంటింగ్‌కు రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ విషయాన్ని గుర్తుంచుకుని అధికమంతి జనం గుమికూడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ అనంతరం 72గంటల పాటు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలుత, సభలు, సమావేశాలకు అనుమతి లేదని ఎస్పీ తెలిపారు. ప్రైవేట్ లాడ్జిలు, కల్యాణ మండపాలు,ఇతర కమ్యూనిటీ హాళ్ళల్లో బయటి వ్యక్తులు ఉండకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈసమావేశంలో డీఆర్వో పద్మజ, రాజకీయ పార్టీల ప్రతినిధులైన టీడీపీ తరపున మనోహర్‌రెడ్డి, వైయస్సార్‌సీపీ తరపున గోపాల్, కాంగ్రెస్ తరపున జనార్ధన్, సమాజ్ వాదిపార్టీ తరపున తపాండురంగ యాదవ్, ఎస్‌డీపీఐ తరపున అతావుల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్

### – బండిఆత్మకూరులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** తెలుగు రాష్ట్రాల ప్రజలలో నందమూరి తారక రామారావు చిరస్థాయిగా నిలిచారని మండల టీడీపీ నాయకులు తెలిపారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు కంచర్ల సురేష్‌రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బొల్లవరం మల్లేశ్వరరెడ్డి, జాకీర్‌ఖాన్, చిన్న లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజలతో పాటు ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. నటనతో, తెలుగుజాతి సంక్షేమం కోసం ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ పాటుపడ్డారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. జూన్ 4వ తేది ఫలితాలలో రాష్ట్రంలో మళ్ళీ టీడీపీ జెండా ఎగురవేస్తామని కంచర్ల సురేష్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లింగాపురం టీడీపీ నాయకులు బాబు, హేమసుందర్‌రెడ్డి, షఫి,కృష్ణారెడ్డి, పరశురాంరెడ్డి, శివ, నాగిరెడ్డి, శింగవరం కలాం, చెన్నారెడ్డి, సిద్ధయ్య, మాజీ సర్పంచ్ నందయ్య, కొత్తూరయ్య తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మండల టీడీపీ నాయకులు

# సినీ, రాజకీయ రంగానికి వన్నె తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ టీడీపీ ఇంచార్జీ

**ఆదోనిరూరల్, మేజర్‌న్యూస్ :** అటు సినీరంగానికి, ఇటు రాజకీయ రంగానికి వన్నె తెచ్చిన ఘనత స్వర్గీయ ఎన్టీరామావుకే దక్కిందని మాజీ టీడీపీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. మంగళవారం నట సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు చాటుతూ, తెలుగు వారి వైభవాన్ని గుర్తు చేస్తూ, కూడు, గూడు, గుడ్డ అనే విశ్వాసంతో రాష్ట్రమంతాట పర్యటిస్తూ, ఉపన్యాసించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లీం మైనార్టీల బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కిలో రెండు రూపాయలకు బియ్యం, పేదలకు ఇళ్ల నిర్మాణాలు, జనతా వస్త్రాలు, వృద్ధాప్య పింఛన్లు, ప్రజల వద్దకే పాలన అందించిన ప్రజానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**దేవనకొండ మేజర్ న్యూస్ :**మండలంలోని ఎరువుల దుఃఖాణా దారులు నకిలీ విత్తనాలు,ఎరువుల మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు హెచ్చరించారు.మంగళవారం మండలంలోని పలు దుఃఖాణాలను అయన అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను అవసరాలను దృష్టిలో ఉంచుకొని నకిలీ విత్తనాలను,ఎరువులను ప్రోత్సహించకుండా ప్రభుత్వం అనుమతులు ఉన్నటువవంటి నాణ్యమైన విత్తనాలు,ఎరువులను విక్రయించాలన్నారు. అలా కాకుండా అధిక లాభాలు చేడాలనే అత్యాసతో నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని సూచించారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వారి వివరాలను నా దృష్టికి తీసుకువాలని కోరారు.



షాపును తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి సురేష్‌బాబు

# జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి



**కర్నూల్‌రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఫోటో వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మీసాల రామస్వామి కోరారు. ఈరోజు కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ మధుసూదన్ రావు ను, డి ఈ ఓ కే, శామ్యూల్ ను కలిసి ప్రైవేటు పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మీసాల రామస్వామి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని న్యాయమైన డిమాండ్లతో అధికారుల దృష్టికి తీసుకెళ్లా మనీ చెప్పారు. అధికారులు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు సుధన్ రెడ్డి, శ్రీనివాసులు, శివ శంకర్, హుస్సేన్, శివయ్య పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయి అరెస్టు



**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో 26.05.2024వ తేదీన తెల్లవారుజామున వడ్డే సుగుణమ్మ హత్య కేసులో ముద్దాయి అయిన వడ్డె సుగుణమ్మ భర్త వడ్డే రమణయ్యను సోమవారంనాడు అంకిరెడ్డిపల్లె కాశినాయన ఆశ్రమం వద్ద అరెస్టు చేసి కోవెలకుంట్ల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ముద్దాయిని కర్నూలు జిల్లా జైలుకు తరలించడం జరిగిందని సి.ఐ గోపీనాథ రెడ్డి తెలిపారు.

**పెట్నికోటలో మరో ఇద్దరి ముద్దాయిల అరెస్టు**

ఎన్నికల రోజున పెట్నికోట గ్రామంలో జరిగిన ఘర్షణలో ఒక వర్గానికి చెందిన మరో ఇద్దరు ముద్దాయిలను ఆళ్లగడ్డ డి.ఎస్.పి అరెస్టు చేసినట్లు కొలిమిగుండ్ల సి.ఐ గోపీనాథ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు రెండు కేసులలో ఇరు వర్గాలకు చెందిన 54మంది ముద్దాయిలను అరెస్టు చేసి సబ్ జైలుకు తరలించినట్లు కొలిమిగుండ్ల సి.ఐ గోపీనాథ రెడ్డి తెలిపారు.

# క్రైమ్ స్పాట్

## విధుల్లో ఉండగానే గుండెపోటుతో హోంగార్డు మృతి

**దేవనకొండ, మేజర్‌న్యూస్ :** దేవనకొండ పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీనివాసులు గుండె పోటుతో మృతి చెందిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది.వివరాల మేరకు విధులలో బాగంగా సోమవారం రాత్రి కూడ గామంలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు విధుల్లో ఉండగానే తెల్లవారుజామున తనకు ఇబ్బంది తలెత్తడంతో నీరసంగా ఇంటికి వెళ్లి సొమ్మసిలిపోయాడని గమనించిన బార్య వెళ్లి లేపినా లేయకపోవడంతో అప్పటికే మృతి చెందడం జరిగిందన్నారు.గత ఐదేళ్లుగా దేవనకొండ పోలీసు స్టేషన్లో విధులు నిర్వహించిన శ్రీనివాసులు మండలం కేంద్రంలోనే అద్దె భవణంలో నివాసముండటంతో మండలంలో మంచి మనిషిగా మన్ననలు పొందాడు. మృతుడికి బార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.స్థానిక సిఐ శ్రీనివాసులుతో పాటు పోలీసు సిబ్బంది మండల ప్రజలు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.



మృతి చెందిన శ్రీనాసులు (ఫైల్ ఫోటో)

## టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన బీవీ



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బీవీ

**ఎమ్మిగనూరు టౌన్ మేజర్ న్యూస్ :**ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త గోల్డ్ స్మిత్ సలీం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మిగనూరు ఉమ్మడి టీడీపీ అభ్యర్థి బీవీ. జయనాగేశ్వర రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. టిడిపి పార్టీ సలీం కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట టీడీపీ నాయకులు హుస్సేన్ సాహెబ్, జహంగీర్ బాషా,కలిముల్లా, చేనేత మల్లి, ఖాదర్ తదితరులు ఉన్నారు.

## రైతులను మోసం చేసిన వారిపై కేసు నమోదు

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** చాగలమరి మండల పరిధిలోని గొడుగునూరు గ్రామానికి చెందిన రైతులను మోసం చేసిన వ్యాపారస్తులపై కేసు నమోదు చేసినట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమణయ్య తెలిపారు వివరాల మేరకు గొడుగునూరు గ్రామానికి చెందిన వ్యాపారస్తులు నిఖిల్, సురేష్,శ్రీదేవి లు గ్రామంలో రైతులు పండించిన పంటలకు అధిక ధరలు ఇస్తామని చెప్పి ముద్దాయిలైన, టంగుటూరి నిఖిల్, టంగుటూరి సురేష్ బాబు, టంగుటూరి శ్రీదేవి అరెస్టు చేయడం జరిగిందన్నారు , నిందితులు గొడుగ నూరు గ్రామం, చాగలమర్రి మండలానికి చెందినవారు, రైతుల వద్ద, అధిక ధరలు ఆశ చూపి ధాన్యములు కొనుగోలు చేసి రైతులకు సుమారు రూ. 1,20,00,000 రూయలు మోసం చేయడమే గాక, వడ్డీలు ఆశ చూపి దాదాపు కోటి రూపాయలు, అప్పు చేసి, మొత్తంగా రెండు కోట్ల 24 లక్షలు, రైతులకు ఇవ్వకుండా మోసం చేశారని చాగలమర్రి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనది, మార్కెట్లో ఉన్న రేటు కంటే అధిక రేట్లు ఆశ చూపి, దాన్యాలను లను కొనుగోలు చేసి, మోసం చేయడం జరిగింది, ప్రజలందరూ జాగ్రత్తగా గమనించవలసిన విషయం ఏమంటే, మార్కెట్ రేటు కంటే అధిక ధరలకు పంట ఉత్పత్తి కొనుగోలు చేస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచడం జరిగిందన్నారు.



నిందితులను అరెస్ట్ చూస్తున్న ఎస్ఐ రమణయ్య

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి



మృతదేహం వద్ద రోధిస్తున్న బంధువులు

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. సూగూరు గ్రామానికి చెందిన చాకలి పరుశప్ప, చాకలి రాములమ్మలకు రెండవ సంతానమైన చాకలి రాజశేఖర్(18) అనే యువకుడు తన సొంత కొట్టంలో ఎద్దులకు మేత వేయడానికి వెళ్లాడు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగకు షాక్ సర్క్యూట్ కావడంతో మృతి చెందాడు. మృతుడు ఇంటర్ వరకు చదువుకున్నాడు. యువకుడు మృతి చెందడంతో గ్రామంలో, కుటుంబంలో విషాధ చాయలు అలుముకున్నాయి.

# రైల్వేస్టేషన్ వద్ద దొంగతనాలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని రైల్వేస్టేషన్‌కు మూడుకిలో మీటర్లు దూరం ఉండడంతో రైళ్ళ కోసం తమ వారిని స్టేషన్ దగ్గర ఎక్కించుకొని పోయి రైలు ఎక్కించి కిందికి వచ్చేలోపు బైకులు, ఆటోలలో దొంగతనాలు ఎక్కువ అవుతున్నట్లు పలువురు ప్రయా ణీకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఉదయం ఆరున్నర గంటలకు డెమో ట్రైన్, రాత్రి సమయాలలో ఇతర ట్రైన్లు తిరుగుతండడంతో బైక్‌లు, ఆటోలలో ప్రయాణీకులు పోయి ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే అదనుగా దొంగలు రెచ్చిపోయి తమకు ఇష్టం వచ్చిన వస్తువులు లూటీ చేస్తుండడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులూ పడుతున్నారు. రైల్వేస్టేషన్ వద్ద సీసీ కెమె రాలు లేకపోవడంతో నిఘా వ్యవస్థ కూడా లేకపోవడంతో దొంగతనాలు జరుగుతున్నా అడిగేనాథుడు లేకపోతు న్నాడు. ఆటోల బ్యాటరీలు, బైక్‌ల బ్యాటరీలు దొంగత నాలు జరుగుతుండగా బైకులలో విలువైన వస్తువులు ఉన్నా దొంగలూ తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఈ దొంగతనాలపై స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళిన పరిస్థితి కూడా నెలకొనింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైల్వేస్టేషన్ వద్ద దొంగతనాలు జరగకుండా చూడాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

సూర్య
బుధవారం | 29 మే 2024

మే 30వ తేదికి ఏజెంట్ల నియామకం కొరకు

# ప్రతిపాదనలు ఇవ్వాలి

**పాణ్యం నియోజకవర్గ ఆర్ఓ జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య**

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కౌంటింగ్ ఏజెంట్ల నియామకం కోసం రాజకీయ పార్టీ ప్రతినిధులు మే 30వ తేది నాటికి ఫార్మ్18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పాణ్యం నియోజకవర్గ ఎన్నికల అధికారి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల కౌంటింగ్, భద్రత అంశాలపై పాణ్యం నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించిన పాణ్యం నియోజకవర్గ కౌంటింగ్ ఇంజనీరింగ్ బ్లాక్ లోని మొదటి అంతస్తులో అసెంబ్లీ, పార్లమెంటు వేరువేరు గదులలో కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుంద న్నారు. కౌంటింగ్ కోసం14 టేబుల్స్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కోసం 6 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 8 గంటలకు పార్లమెంట్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రారంభమవుతుందని, ఉదయం 8.30 గంటలకు అసెంబ్లీ కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. ప్రతి ఒక్కొ కౌంటింగ్ టేబుల్ కోసం ఒక ఏజెంటును నియమించుకోవాలని వారు సదరు టేబుల్ నుంచి ఇంకొక టేబుల్ కు వెళ్లకూడదని రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. కౌంటింగ్ ఏజెంట్ల నియామకం కోసం ఫారం18ని మే 30వ తేది సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలన్నారు.





ఈవీఎంలో నమోదైన ఓట్లే ఫైనల్ గా పరిగణించ బడుతుందన్నారు. ప్రతి రౌండ్ కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఏజెంట్లతో షీట్‌లో సంతకం చేయించు కోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కోసం వచ్చే ఏజెంట్లు అసెంబ్లీ కౌంటింగ్ కేంద్రం వైపు వెళ్లకుండా వారికి కేటాయించిన కేంద్రం వైపు వెళ్లేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఎలక్షన్ ఏజెంటును మార్చుకోవాలంటే ముందుగా ఇచ్చిన గుర్తింపు కార్డులను అందజేసి తిరిగి నూతనంగా దరఖాస్తు చేసుకోవా లన్నారు. జిల్లాలో పోలింగ్ రోజున పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా సహకరించినందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కౌంటింగ్ రోజున కూడా ఎటువంటి సంఘటనలు జరగకుండా కృషి చేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. కౌంటింగ్ రోజున కౌంటింగ్ కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. స్ట్రాంగ్ రూమ్ల వద్ద 3 అంచాల భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కర్నూలు డిఎస్పీ విజయశేఖర్, కల్లూరు తహశీల్దార్ మునివేలు, పాణ్యం తహశీల్దార్ ఫణికుమార్, ఓర్వకల్లు తహశీల్దార్ నటరాజ్, గడివేముల తహశీల్దార్ జమానుల్లఖాన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

రాంకో సిమెంట్ ఆధ్వర్యంలో

## కొలిమిగుండ్ల ప్రజలకు తాగునీటి సరఫరా

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్:** సంజామల మండలంలోని గ్రామాల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యకు పరిష్కారంగా రాంకో సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం ప్రజలకు ట్యాంకర్ ద్వార త్రాగునీటి సరఫరా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారం భించింది. కొలిమిగుండ్ల, చింతలాయపల్లె, మీర్జాపురం, సంజామల మండలం రామిరెడ్డి పల్లి, పెరుసోమల గ్రామాల్లో రాంకో సిమెంట్ పరిశ్రమ సి.ఎస్.ఆర్ నిధుల నుండి ప్రత్యేకంగా ఒక వాటర్ ట్యాంకును ఏర్పాటు చేసింది. గ్రామ ప్రజలకు వాటర్ ట్యాంకు ద్వార గ్రామంలోని అన్నీ వీధుల్లోని ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టినట్లు రాంకో సిమెంట్ పరిశ్రమ యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు తెలిపారు. ప్రజలు ఎదర్కొంటున్న త్రాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా ఈ వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. త్రాగునీటిని వృధ చేయకుండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల యోగ క్షేమాలే రాంకో సిమెంట్ పరిశ్రమ లక్ష్యమని ఎల్లవేళలా ప్రజలకు రాంకో సిమెంట్ పరిశ్రమ ద్వార సహాయ సహకారాలు అందిస్తామని రాంకో సిమెంట్ యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు తెలిపారు.




త్రాగునీటిని బిందెలలో పట్టుకుంటున్న ప్రజలు

## బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఎన్టీ రామారావు

**- టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం**

**- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల పేద ప్రజల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో నట సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీరామారావు 101వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు చాటుతూ, తెలుగు వారి వైభవాన్ని గుర్తు చేస్తూ, కూడు, గూడు, గుడ్డ అనే విశ్వాసంతో రాష్ట్రమంతాట పర్యటిస్తూ, ఉపన్యాసించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లీం మైనార్టీల బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కిలో రెండు రూపాయలకు బియ్యం, పేదలకు ఇళ్ల నిర్మాణాలు, జనతా వస్త్రాలు, వృద్ధాప్య పింఛన్లు, ప్రజల వద్దకే పాలన అని, సినీ రంగానికి, రాజకీయ రంగానికి వన్నె తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు మాధవరం రఘునాథ్‌రెడ్డి, తెదేపా యువ నాయకులు రాకేష్‌రెడ్డి, రాజారెడ్డి, ఆశోక్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, న్యాయవాదులు విజయ్ కుమార్, వరదరాజులు, పౌలు, భీమయ్య, రాగన్న, పవన్ కుమార్, యేబు, శివ, నాగరాజు, మేకల మల్లేష్, కురువ రామలింగప్ప, చౌళహళ్ళి శివ రాముడు, కేశవ నాయక్, జనసేన నాయకులు ఏసేబు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రామకృష్ణ, ఐటిడిపి సభ్యులు లింగప్ప, చిదానంద, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న టీడీపీ నాయకులు**

**ఆలూరు, హోలహర్వి, మేజర్‌న్యూస్ :** తెలుగువారి గుండె చప్పుడు తెలుగుజాతి ఖ్యాతిని దేశ విదేశాల్లో చాటి చెప్పిన ఘనుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు ఆలూరు,హోలహర్వి మండల కేంద్రాల్లో తో పాటు మొలగవల్లి లో ఘనంగా నిర్వహించారు. ఆలూరులో టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ట్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే హోలహర్వి లో సర్పంచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు పాల్ రెడ్డి,సుధాకర్,కృష్ణమనాయుడు,ఉమాకాంత్ స్వామి తదితరులు కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తెదేపా వ్యవస్థాపకుడు పార్టీ పెట్టిన 9 నెలల్లో సీఎం గా అధికారంలోకి వచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని అటువంటి నాయకుడు ఎంతమందో నాయకులను తయారు చేసారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్, అంజినయ్య, మల్లయ్య, వెంకటేష్, ఉసేని, జలందర్, సోమన్న, బంగారి గోపాల్, నాగరాజు లు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటం ముందు కేక్ కట్ చేసిన వీరభద్రగౌడ్

## ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టీడీపీ శ్రేణులు

**కౌతాళం, మేజర్‌న్యూస్:** టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య, టీడీపీ యువ నాయకులు రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేశాడన్నారు. ఎన్టీఆర్ పేదల ఆశాజ్యోతిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాడన్నారు. పార్టీ 70 లక్షల కార్యకర్తలు టీడీపీలో ఉన్నారన్నారు. ప్రజల ఆశీస్సులతో సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చెన్నబసప్ప, అడివప్పగౌడ్, వెంకటపతిరాజు, చిన్న, సిద్ధప్ప, రామలింగన్న, కురువ వీరేష్, మారెప్ప, చంద్రన్న, రమేష్‌గౌడ్, మూకన్న, టిప్పుసుల్తాన్, రామన్నగౌడ్, గుండప్ప, లక్కే గోవింద్, ఈరన్న, తిక్కయ్య, మౌలా, కురుగోడు, రహిమాన్, నరసప్ప, అయ్యప్ప, యువ నాయకులు సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రజల గుండెచప్పుడు, పేద బడుగు బలహీన వర్గాలతో పాటు రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత నందమూరి తారక రామారావు అని టిడిపి నాయకులు శివప్రసాద్ రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, కెజి గోవింద రెడ్డి, కొప్పురపు రవీప్రసాద్ వేణు, కలిముల్లా, అబ్దుల్లాపురం బాష, షాబుద్దీన్, రామ్మూర్తి, సతీష్‌లు అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ 101వ జయంతిని పురస్కరించుకొని టిడిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా టిడిపి జెండాను ఎగురవేసి నందమూరి తారక రామారావు, బుడ్డా వెంగళ రెడ్డిల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పుట్టిందే తెలుగుదేశం పార్టీ అని అన్నారు. పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే అఖండ మెజార్టీ గెలిచి ముఖ్యమంత్రి స్థానంలో మహానేత ఎన్టీఆర్ అనేక సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నారని అన్నారు. నిరుపేదలందరికి కూడు, గుడ్డ, నీడ అందించిన మహానేత రామారావు అని అన్నారు. అభివృద్ధి జరిగిందన్నా, సంక్షేమం అందిందన్న ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమైందని అన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ఎన్టీఆర్, బుడ్డా వెంగళ రెడ్డిలు సంక్షేమాభివృద్ధికి కట్టుబడి పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




చిత్రపటాలకు పూలమలలువేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

# యుగ పురుషుడు ఎన్‌టిఆర్

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామరావు 101వ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలోని ఎంఎస్‌ఆర్ కార్యాలయం నందు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎంఎస్‌ఆర్ అనుచరులు ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కీశే. ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహానికి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతుబిడ్డ అయిన తారకరామరాముడిని మహా నాయకుడిగా తీర్చిదిద్దాయన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారన్నారు. సంక్షేమంతో పాటే అభివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలు వేశారన్నారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని చాటి చెప్పారన్నారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్‌టిఆర్ అన్ని వర్గాల ప్రజల ఆత్మబంధువు అయ్యారన్నారు. పేదరికం లేని రాష్ట్రం కోసం తెలుగు జాతి వైభవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అన్న ఎన్‌టిఆర్ ఆశయసాధన కోసం ఆయన జయంతి సందర్భంగా ప్రతి అడుగు ప్రజల కోసం అనే సంకల్పం తీసుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లికార్జునరెడ్డి, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, పట్టణ బీసిసెల్ అధ్యక్షులు చక్రపాణిగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మండల టిడిపి బీసిసెల్ అధ్యక్షులు రామాంజినేయులు, ఉడుములపాడు టివి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు హుస్సేన్‌పీరా, సీనియర్ టిడిపి నాయకులు మెట్ట మద్దయ్య, చిన్నకాంత్, యూనిట్ ఇంచార్జ్ నీలం ప్రభాకర్, జెకె టైర్స్ హనుమంతరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ వీరాంజి, ఫోటోగ్రాఫర్ శ్రీను, శేఖర్, గోపాల్, తిమ్మాపురం సుధాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



కీశే.ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు

## తెలుగువారి ఖ్యాతిని చాటిన మహనీయుడు ఎన్టీఆర్

### ఘనంగా ఎన్టీ రామారావు జయంతి వేడుకలు

### నివాళులర్పించిన టీడీపీ అభ్యర్థి బీవీ, టీడీపీ శ్రేణులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆశ సాధనతో ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బీవీ. జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం బీవీ మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి కూడు, గడ్డ, నీడ కల్పించాలనే సంకల్పంతో తెలుగుదేశం పార్టీ స్థాపించిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని ఆయన పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు, రాష్ట్రానికి అందించిన సేవలను కొనియాడారు. అలాగే పట్టణంలోని ఎన్టీఆర్ అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు టీ స్టాల్ చంద్ర, రమేష్, సుందరరాజు, రాందాస్ గౌడ్, రంగస్వామి గౌడ్, దయసాగర్, పార్లపల్లి మల్లికార్జున, కలీముల్లా, తురేగల్ నజీర్ అహ్మద్, రామకృష్ణ నాయుడు, కటారి రాజేంద్ర, మహాబు, బచ్చాల రంగన్న, మహేంద్ర, మధుబాబు, శిల్పి భాస్కర్, జయన్న, వీరేష్, ఆంజనేయులు, మాజీ ఎంపీపీ శంకరయ్య, ఇస్మాయిల్, దేవదాస్ తదితరులు అభిమనులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీవీ, తదితరులు

## ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకుడు, దివంగత నేత ఎన్టీఆర్ జయంతి వేడుకలను చాగలమర్రి పట్టణం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో జిల్లా బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్‌టిఆర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు,బిసి సంఘం నాయకులు రామతీర్థం,టిడిపి నాయకులు టైలర్ అమీర్, వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్దలాలయ్య, టైలర్ భాష, బాల దస్తగిరి, బషీర్, శంకర్ సుబ్బారావు, కామిశెట్టి రమేష్, బాలకృష్ణ, కశినేని ఓబులేసు,చోటు, జమాల్ వలి,ఫారూఖ్,మహబూబ్ పీరా, సమ్మద్,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

## శ్రీమద్దిలేటి అమ్మవారి హుండీ ఆదాయం రూ.59.57 లక్షలు

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవక్షేత్రమైన శ్రీ మద్దిలేటిస్వామి అమ్మవారి హుండీ లెక్కింపు దేవస్థాన కార్యనిర్వాహక అధికారి ఎం. రామాంజనేయులు, చైర్మన్ బి.సీత రామచంద్రుడు , దేవదాయ శాఖ అధికారి టి. చక్ర భారత్ ఆధ్వర్యంలో మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీ లెక్కింపు 63 రోజులకు గాను శ్రీ స్వామివారి హుండీ ఆదాయం రూ.51,32,463 ,అమ్మవారి హుండీ ఆదాయం రూ.8,24,537 లక్షలు వచ్చినట్లు తెలిపారు. మొత్తం ఆదాయం రూ. 59,57,000 నగదు, 72 గ్రాముల బంగారం, 3 కేజీల 900 గ్రాముల వెండి వచ్చినట్లు వారు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు బి.కృష్ణారెడ్డి, ఆర్ రామచంద్రుడు, ఎం. సుశీల తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**కల్లూరు, మెజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు 101 వ జయంతి సందర్భంగా టీడీపీ,బిజెపి,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి స్వీట్లు పంచుకుంటూ,కేకులు కట్ చేస్తూ, పాణ్యం మాజీ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కే పార్వతమ్మ,కల్లూరు మండలం అధ్యక్షుడు డి రామాంజనేయులు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి,మాజీ ఎంపీపీ వాకటి మాదేశ్, తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్,బిజెపి నాయకులు తారకేశ్వర్ రెడ్డి, జనసేన నాయకుడు తిరుమల్, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ అధ్యక్షుడు శ్రీ రాములు నవ్యాంధ్ర జేఏసీ అధ్యక్షుడు అయ్య స్వామి, శేఖర్ చౌదరి, పుసులూరు ప్రభాకర్ రెడ్డి, పాలకొలను సుధాకర్ రెడ్డి, డివి చంద్ర,ఎస్కే శ్రీనివాసరావు,పవన్ కుమార్, శేష సాయి,లక్ష్మీ రెడ్డి, సులేమాన్, మాలిక్,భాష,బీషన్న, టీడీపీ,బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**దొడ్డిపాడు గ్రామంలో....**

పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం దొడ్డిపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు 101 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి గ్రామ నాయకులు మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, రామకృష్ణ, ధనుంజయుడు, రవి, ఉస్మానబాషా, పెద్దామాసుమ్, సిద్దయ్య, కాజాహుస్సేన్, జిలంబాషా, నజీర్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# యుగపురుషుడు ఎన్‌టిఆర్ రామారావు

### – ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యుగపురుషుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్తాపకులు ఎన్‌టి రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్తి ఫరూక్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, టీడీపీ ఎంపీ అభ్యర్తి బైరెడ్డి శబరి, రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, తులసిరెడ్డి, జిల్లెల్ల శ్రీరాములు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరాలైన మూడింటిని కూడు, గుడ్డ, నీడలను ప్రామాణికంగా తీసుకుని సంస్కరణలు అమలు చేసిన ఘనత ఎన్‌టి రామారావుకే దక్కుతుందన్నారు. సబ్సిడీతో రూ.2లకే కిలో బియ్యం పతకం అందించిన ఘనత ఆయనకే సొంతం అన్నారు. చేనేత కార్మికులకు జీవనోపాధి కోల్పోతున్నారనే ఆలోచనతో జనతా వస్త్రాలను అందించారన్నారు. వృద్ధాప్య పింఛన్‌ను ప్రవేశపెట్టాడని అది నేడు రూ.3వేలుకు చేరుకుందన్నారు. అలాగే తిరుమలలో నిత్య అన్నదానాన్ని ప్రవేశపెట్టాడని దానివల్ల రోజూ లక్షల మందికి ఆకలి తీర్చే అన్నప్రసాదంగా నేటికి అమలవుతూనే ఉందన్నారు. తిరుమలలో కంప్యూటర్ రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రవేశపెట్టాడని పురుషులతో పాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఉండాలని భారత్‌లోనే మొదటిసారి మహిళలకు ఆస్తిహక్కు చట్టం చేసి అమలు చేశాడని తెలుగు బాల, మహిళా ప్రాంగణాలు నిర్మించి కులమతాలకు అతీతంగా విద్యాదానం చేశాడని మహిళల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు నిర్మించాడని మహిళల కోసం ప్రత్యేకంగా పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఫరూక్

**ఎంపీ అభ్యర్తి బైరెడ్డి శబరి కార్యాలయంలో :** తెలుగుదేశం పార్టీ వ్యవస్తాపకులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు యుగపురుషుడని నేటితరం రాజకీయ నాయకులు ఎన్‌టిఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని నంద్యాల టీడీపీ అభ్యర్తి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఎన్‌టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ నాయకులుగా ఆదర్శ పాలన అందించారని ఆమె కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్తాపించి రాజకీయాలలో కొత్త ఒరవడికి సృష్టించాడని అభాగ్యులకు కూడు,గూడు,నీడ కల్పించారని, జనతా వస్త్రాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం తదితర వాటిని ప్రవేశపెట్టిన ఘనత ఎన్‌టి రామారావుకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు నరహరి విశ్వనాధరెడ్డి, మామిడి నాగరాజు, శ్రీలక్ష్మి, రామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, శ్రీనివాస్, శిల్పా జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



తన కార్యాలయంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బైరెడ్డి శబరి

సూర్య

బుధవారం | 29 మే 2024

## ఆలయ భూములు కౌలుకు వేలం

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కన్నమడకల గ్రామంలో వెలసిన బుగ్గ రామలింగేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాలకు చెందిన భూములను మంగళవారం ఆలయ ఈవో మద్దిలేటి బహిరంగ కౌలు వేలం నిర్వహించారు. 83.61 ఎకరాలకు నిర్వహించిన ఈ వేలం పాటల్లో 13 లక్షల 93 వేల రూపాయలు పలకాయని గత సంవత్సరం 8 లక్షల 7500 రూపాయలు పోయాయని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఐదు లక్షల 85,500 రూపాయలు అధికంగా ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది ధర్మకర్త మండలి సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా రాం పుల్లారెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ తినిపిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మెజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం లో మంగళవారం జనసేన పార్టీ తాలూకా ఇంచార్జ్ ఇరిగెల రామ పుల్లారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తాలూకా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు కేక్ కట్ చేసి ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇన్చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డికి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శంకర్, సుబ్బారెడ్డి, మదర్ టోన్ ఇంచార్జ్ మహబూబ్ బాషా, రమణ, తిమ్మయ్య, సజ్జల నాగేంద్ర, ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య, రమణ, అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన పథకంపై వంట నిర్వాహకులకు

## అవగాహన కార్యక్రమం



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలు, మెను ప్రకారం పాఠశాలలో మధ్యహ్నభోజన పథకం ను నిర్వహించాలని ఎంఈవో నీలంకర కోరారు. మంగళవారం ఎంఈవో కార్యాలయ ఓం నందు మండల పరిధిలోని ఆయా పాఠశాలలో భోజనపథకం నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంఈవో నీలకంఠ మాట్లాడుతూ వచ్చే నెల 12వ తేది నుంచి నూతన విద్యాసంవత్సనం ప్రారంభ అవుతుందని అందకు గాను ఆయా పాఠశాలలో భోజన పథకం నిర్వాహకులను ఒక్క రోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ నిబంధనలు మెను ప్రకారం పాఠశాలలో విద్యార్థులకు భోజనాలు వండాలని సూచించారు. అలాగే గోనెగండ్ల బస్టాండ్ పాఠశాల యందు బోజనం వండి నిర్వాహకులకు చూపించారు. విద్యార్థులకు తప్పని సరిగా మెను ప్రకారం మధ్యహ్న భోజనం వడ్డించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల లోని పాఠశాల భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

## రుతుక్రమం పరిశుభ్రతపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న డాక్టర్ వెంకటరమణ

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎంసీహెచ్ భవనంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రుతుక్రమం పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రుతుస్రావం అనేది అసాధారణ ప్రక్రియ అని ఇది వ్యాధి కాదని ఈవిషయాన్ని మీరు సిగ్గు పడాల్సిన అవసరం లేదన్నారు. విశ్రాంతి, పౌష్టికాహారం వ్యాయామం చేయడం వలన నొప్పి నుంచి ఉపశమనం జరుగుతుందని బహిష్ఠు సమయంలో అంటువ్యాధులు నివారించడానికి బాలికలు శుభ్రతను పాటించడం చాలా ముఖ్యమని రోజువారి స్నానం, జననేంద్రియాలు శుభ్రపరుచుకోవాలని బట్టలకు బదులుగా సానిటరీ సబ్బులు వాడాలన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శారదాబాయి, డాక్టర్ పద్మజ, డాక్టర్ కాంతారావు, రాజ్యలక్ష్మి, డాక్టర్ రేఖారావు, తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సందర్భంగా శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రత్యేక చర్యలు

### ఆళ్లగడ్డ సబ్ డివిజనల్ ఆఫీసర్ షేక్ షర్ఫుద్దీన్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి షేక్ షర్ఫుద్దీన్

**ఆళ్ళగడ్డ, మేజర్ న్యూస్ :** జూన్ 4న జరిగే ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అలగడ్డ సభ్యులు పోలీస్ ఆఫీసర్ షేక్ షర్ఫుద్దీన్ పేర్కొన్నారు. అలగడ పట్టణంలోని పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ రమేష్ బాబుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆళ్లగడ్డ పట్టణంలో కౌంటింగ్ సందర్భంగా నిషేధజ్ఞలను గురించి ఆయన వివరించారు. జూన్ 4న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టణ శివారులోని బాణాసంచా దుకాణాలను ఆళ్లగడ్డ డిఎస్పి షేక్ షర్ఫుద్దీన్, సిఐ రమేష్ బాబులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని క్రాకర్స్ నిలువలను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు బాణాసంచా పేలుస్తూ ఏ రాజకీయ పార్టీల వారు విజయోత్సవాలు నిర్వహించరాదన్నారు. ఈ మేరకు దుకాణదారులు కూడా బాణాసంచా విక్రయించరాదని డిఎస్పి ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సైలు వెంకటరెడ్డి, షేక్ నగీన పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



ఎన్టీఆర్ ఘాటు వద్ద నివాళులు అర్పిస్తున్న చెరకుచెర్ల రఘురామయ్య

**మిడ్తూరు, మేజర్న్యూస్ :** దివంగత నటుడు తెలుగుదేశం పార్టి స్థాపించిన మాజీ ముఖ్యమంత్రి తారకరామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా మిడ్తూరు మండలంలో నిర్వహించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు చెరకుచెర్ల రఘురామయ్య ఎన్టీఆర్ ఘాటు వద్ద పుష్పాంజలి ఘటించారు. అతని వెంట గుంటూరు జిల్లాకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కోనూరు సతీష్కుమార్శర్మ కూడా ఎన్టీఆర్ ఘాటును సందర్శించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలుగువారి ఘనకీర్తి తెలుగువారి స్ఫూర్తి అని కొనియాడారు. ఎన్టీఆర్ అనగానే సంక్షేమ పథకాల్లో రెండు రూపాయల కిలో బియ్యం, మహిళలకు ఆస్థిలో సమానహక్కు పింఛన్స్ను, పరిచయం చేశారని కీర్తించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుత ప్రభుత్వాలు పనిచేసున్నాయని చెప్పుకొచ్చారు. మిడ్తూరు మండల కేంద్రంలో కాతా రమేష్రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో మంగళవారం దివంగత నేత మాజీ సీఎం ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ కార్యాలయంలో తెలుగ ప్రదేశం నాయకులు ఆయన చిత్రపటానికి పూల వేసి నివాళ్లు అర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఆయన రాష్ట్రనికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస కున్నారు. మహిళలకు ఆస్తిలో సమానహక్కులను కల్పించారాని, పటేల్ పర్వారి వ్యవస్థను రద్దు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాష్ట్రంలో బీసీ అబేంద్కర్గా ఆయన స్థానం సంపాదించారని తెలిపారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఆయన పేరు నిలిచి ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

### రైతులకు 90శాతం సబ్సీడీపై

## అన్ని రకాల విత్తనాలు అందజేయాలి



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్ వారం రోజులలో ప్రారంభం కానుంది ఇక ప్రభుత్వం రైతులకు 90 శాతం సబ్సీడీ పై రైతులకు అవసరమైన పలు రకాల విత్తనాలను, బ్యాంక్ రణాలను అందజేయాలని ఏపీ రైతుసంఘం గోనెగండ్ల మండల నాయకులు నాగప్ప, నరసింహులు, రంగన్న, చిన్న నరసన్న, విష్ణువర్ధన్రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మం డల కేంద్రమైన గోనెగండ్లలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీ రైతుసంఘం నాయకులు నిరసన తెలిపారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ తక్షణం ప్రభుత్వం రైతులకు అవసరమైన మినుము, పెసర, నువ్వులు, వేరుశనగ, వరి, కంది, తదితర విత్తనాలను అందజేయాలన్నారు. నామ మాత్రం సబ్సీడీ కాకుండా పూర్తి స్థాయిలో సబ్సీడీ ఇవ్వాలన్నారు. అలాగే ఏలాంటి షరుతులు లేకుండా ప్రతి రైతుకు రూ.5 లక్షల వరకు పంటరుణాలు ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు కూడా రుణాలు ఇవ్వాలన్నారు. గత ఏడాది పంటలు నష్టపోయిన రైతుకలు పంటల బీమా సొమ్మును వెంటనే ఇవ్వాలని కోరారు. అనంతరం తహసీల్దార్ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సం ఘం నాయకులు పాల్గొన్నారు.

## గెలుపుపై జోరుగా బెట్టింగులు

**కోవెలకుంట్ల, మేజర్న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బనగానపల్లె నియోజకవర్గంలో ఇరు పార్టీల మధ్య రసవత్తర పోరు నడిచింది. ఇరు పార్టి నాయకులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. గెలుపే లక్ష్యంగా ఇరు పార్టి నాయకులు ఎన్నికల బరిలో తలపడడంతో బనగానపల్లె నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా నిలచడంతో ఈ నియోజకవర్గంపై గెలుపోటములపై అధిక సంఖ్యలో నియోజకవర్గంలోని ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల వారు కూడా బెట్టింగులు జోరుగా పెడుతున్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గం మెజారిటీపైన నాయకుల గెలుపుపైన బనగానపల్లె, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు మండలాలపై బెట్టింగురాయళ్ళు మండలస్థాయిలో కూడా మెజారిటీలపై జోరుగా పందెములు నిర్వహిస్తున్నారు. కోవెలకుంట్ల మండలంలో గ్రామస్థాయిలో కూడా మెజారిటీలపై జోరుగా పందెములు పెడుతున్నారు. ఇప్పటికే బనగానపల్లె, అవుకు మండలాలలో వైసీపీ,టీడీపీ అభ్యర్థుల మధ్య పోరు మరింత రసవత్తరంగా మారడంతో ఆయా మండలాలపై కూడా బెట్టింగులూ జోరుగా సాగుతున్నట్లు సమాచారం. బెట్టింగు రాయళ్ళు గుట్టుచప్పుడు కాకుండా ఆన్లైన్లోనే ఫోన్ల ద్వారా బెట్టింగులు సాగుతుండడంతో పోలీసులకు అంతుపట్టని వ్యవహారంగా మారింది. ఆయా పార్టీల నాయకులు తెలియకుండానే ఆయా పార్టీల క్రిందిస్థాయి నాయకులు తమ నాయకుల గెలుపుపై లక్షల్లో పందెములు పెడుతుండడంతో బనగానపల్లె నియోజకవర్గంపై ప్రతి ఒక్కరిలో ఆసక్తి నెలకొనింది. ఎన్నడూలేనవిధంగా ఇరు పార్టీల నాయకులు తమ సర్వశక్తులు ఒడ్డి పోటీపడడంతో గతంలో కంటే ఈసారి బెట్టింగు రాయళ్ళకు మరింత అవకాశం దక్కినట్లయింది.

# వైద్య విద్యా వారధి-డాక్టర్ ఫణి భూషణ్

డాక్టర్ అవ్వాలి అనేది మెడిసిన్ ఎంట్రన్స్ రాసిన ప్రతి ఒక్క విద్యార్థి కల. అయితే మన దేశంలో మెడికల్ సీట్ల సంఖ్య పరిమితంగా ఉండటం, కాలేజీ ఫీజులు తలకుమించిన భారమవటం....వెరసి చాలా మంది విద్యార్థులు మెడిసిన్ విద్యకు దూరమవుతున్నారు. గత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలను గమనించినట్లయితే, చదవాలనే కోరిక ఉండి భారతదేశంలో సీటు రాని ఎంతో మందివిద్యార్థులు , విదేశాల్లో ఎంబీబీఎస్ చదవడానికి ఆసక్తి చూపుతున్నారు. తల్లిదండ్రులు సైతం వాళ్ల అభిరుచిని, కోరికను కాదనలేక విదేశాల్లో తమ పిల్లల్నిచదివించడానికి ఇష్టపడుతున్నారు. ఈ పరిస్థితులను 20 ఏళ్ల కిందటే గమనించిన డాక్టర్ ఫణిభూషణ్ గారు అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ( ISM EDUTECH ) అనే సంస్థను స్థాపించి, విదేశాల్లో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. తక్కువ ఖర్చుతో వైద్య విద్యను అందిస్తూ, నేడు ఎంతోమంది భారతీయ విద్యార్థుల్ని మెడిసిన్ పట్టభద్రులుగా తీర్చిదిద్దుతున్నారు. ISM EDUTECH సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఫణిభూషణ్ గారితో స్వతంత్ర పాత్రికేయురాలు పింగళి ప్రమీల (ఆయాచితం) జరిపిన సంభాషణ



**నమస్కారమండీ ఫణి భూషణ్ గారు!**

**ముందుగా మీ కుటుంబం, విద్యాభ్యాసం గురించి చెప్పండి.**

నమస్తే అండీ! నేను ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెంలో జన్మించాను. కొత్త గూడెం దగ్గర సుజాతనగర్ అని ఒక చిన్న గ్రామం మాది. మధ్యతరగతి కుటుం బం . ప్రాథమిక విద్యను ఖమ్మం జిల్లాలోనే పూర్తి చేశాను. మా నాన్నగారు ఆర్ఎంపీ డాక్టర్. నా తల్లిదండ్రులు నన్ను డాక్టర్ని చేయాలనుకుని తిరిగినప్పుడు ఇండియాలో క్యాప్టేషన్ ఫీజు కట్టలేని స్తోమత మాది. ఉన్న ఆప్షన్స్ చూసి నేను రష్యా వెళ్ళి అక్కడ రష్యన్ భాషలోనే మెడిసిన్ కోర్స్ పూర్తి చేశాను. కోర్సు పూర్తి చేయడానికి సుమారు ఏడు సంవత్సరాలు పట్టింది. తర్వాత నేను ఇండియా వచ్చి ఇక్కడ పర్మినెంట్ రిజిస్ట్రేషన్ తీసుకుని, ఇంటెన్షిప్ చేసి జూనియర్ రెసిడెంట్ గా ఢిల్లీలో జాయిన్ అయ్యాను .

**మీరు ఈ సంస్థ (ISM EDUTECH)ని ప్రారంభించాలని ఎందుకు అనుకున్నారు? ఎలా ఆలోచన వచ్చింది?**

అప్పట్లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (MCI ), ఇప్పుడు దాన్ని నేషనల్ మెడికల్ కౌన్సిల్ (NMC) అంటున్నాము. అందులో ఇప్పుడు కొన్ని రెగ్యులేషన్స్ మార్చి, కొంచెం ఫ్రీడమ్ ఇచ్చారు కానీ, అంతకుముందు అంటే మేము చదువుకున్నప్పుడు గవర్నమెంట్ లిస్టెడ్ కాలేజీలో చదివితేనే ఇండియాలో మెడిసిన్ డిగ్రీ రికగ్నైజ్ చేసే వాళ్ళు. కానీ 2001లో ఇండియన్ గవర్నమెంట్ ఈ రెగ్యులేషన్స్ సడలించి... మీరు ఏ కాలేజీలో చదివినా గాని ఇక్కడ పెట్టే స్క్రీనింగ్ టెస్ట్ పాసయితే ఆ డిగ్రీని మేం పరిగణలోకి తీసుకుంటామని చెప్పడంతో మాకు ఈ ఆలోచన వచ్చింది. మరొక విషయం కూడా... నేను రష్యన్ లాంగ్వేజ్లో చదవడం వల్ల ఇక్కడికి వచ్చిన తర్వాత ఇంగ్లీషు అర్థం చేసు కోవడం కష్టంగా అనిపించేది. అలాగే అక్కడ ఉన్నప్పుడు మేము ఎదుర్కొన్న ఇతరత్రా సమస్యలు, ఇబ్బందులు కూడా... వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, ఇప్పటి పిల్లలకు ఆ సమస్యలు రాకుండా ఉండేందుకు మేమే ఒక సంస్థని స్థాపించాలనుకున్నాం. అలాగే మెడిసిన్ చదవాలనుకుంటున్న వారిలో మధ్య తరగతికి చెందిన విద్యార్థులు ఎక్కువమంది ఉంటున్నారు. మెడిసిన్ పూర్తి చేయాలంటే ఇక్కడ కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ఇదంతా తల్లిదం డ్రులకు తలకు మించిన భారమవుతోంది. ఇవన్నీఆలోచించి పరిష్కార మార్గంగా మొదట 2003లో ఇంటర్నేషనల్ హయ్యర్ స్కూల్ ఆఫ్ మెడిసన్ పేరుతో కిర్గిజిస్థాన్‌లో కాలేజీని స్టార్ట్ చేశాం. మధ్య ఆసియా దేశాలలో మొదటి సారి ఇంగ్లీషు మీడియంలో అయిదు సంవత్సరాల మెడిసిన్ డిగ్రీని ప్రవేశ పెటింది మేమే.

**మీరు మొట్టమొదటి కాలేజీ కిర్గిజిస్థాన్ లోనే పెట్టారా?**

అవునండి మొట్టమొదట కిర్గిస్థాన్ (BISHKEK)లో 2003 లో ఇంటర్నేషనల్ హయ్యర్ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రారంభించాం. అంతకు ముందే అక్కడ కిర్గి స్టేట్ మెడికల్ అకాడమీ (KSMA)అని ఉంది. అది గవర్నమెంట్ యూనివర్సిటీ. వారు ఔట్సోర్స్ కోసం టెండర్ పెట్టినప్పుడు మా ప్రైవేట్ కాలేజీలో వచ్చిన రెస్పాన్స్ చూసి మేము అప్లై చేశాము. మా కంపెనీ ఎంపికైంది. దాంట్లో మాకు ఎక్స్‌క్లూసివ్ అగ్రిమెంట్ ఇచ్చారు వాళ్ళు . KIRGI STATE MEDICAL ACADEMYకి మా కంపెనీ వెళ్లకముందు ఆ కాలేజీలో ఇండియన్ స్టూడెంట్స్ 50 నుంచి 100 మంది మాత్రమే చేరేవాళ్ళు. అదే కాలేజీలో ప్రస్తుతం 600 నుంచి 700 వరకు మా స్టూడెంట్స్ ఉన్నారు. రాబోయే రోజుల్లో 300 పడకలతో KIRGI లో కూడా ఆసుపత్రి కట్టించాలనుకుంటున్నాం .

**అక్కడి ఐదు సంవత్సరాల మెడికల్ గ్రాడ్యుయేషన్‌కి ఇక్కడ NMC ద్వారా గుర్తింపు ఉంటుందా?**

గుర్తింపు ఉంటుందా? ఉండదా? అనే డౌట్ మొదట్లో మాకూ, తల్లిదండులకు కూడా ఉండేదండీ. కానీ 2008లో ఫస్ట్ బ్యాచ్ పిల్లలు డాక్టర్ డిగ్రీ ని పూర్తి చేసుకొని వచ్చి, ఇండియాలో NMC పెట్టిన స్క్రీనింగ్ టెస్ట్ పాస్ అయి పర్మినెంట్



రిజిస్ట్రేషన్ చేయించుకోగలిగారు. దాంతో 2008, 2009 మధ్య మా కాలేజీ మీద అందరికీ వందశాతం నమ్మకం కుదిరింది. ఇంతకుముందు అందరూ ఆరు, ఏడు సంవత్సరాలు చదువుకొని వచ్చేవారు. కానీ ఇప్పుడు మా ఇంటర్నేషనల్ హైయర్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ (IHSM) లో అయిదున్నర ఏళ్ళలోనే ఎంబిబిఎస్ పూర్తి చేసే అవకాశం ఉంది. అలాగే భారతీయ విద్యా ప్రమాణాలకు అనుగుణం గా మా విద్యార్థులను తయారుచేస్తున్నాం. అందువల్లనే తల్లి దండ్రులు కూడా తమ పిల్లలను ఇక్కడ చేర్పించడానికి ఇష్టపడుతున్నారు

**మీ కాలేజీ లు ఇంకా ఏఏ దేశాల్లో ఉన్నాయి?**

కిర్గిస్థాన్ తో పాటు , కజకిస్తాన్, జార్జియా,ఇంకా బార్బడోస్ లో కూడా మా కాలేజీలు ఉన్నాయి. తల్లిదండ్రులు పిల్లల పట్ల సేఫ్ గా ఫీల్ అవడం కోసం మేము పిల్లల పట్ల, తల్లి దండ్రుల పట్ల పారదర్శకతతో పని చేస్తున్నాం. ప్రతి యూనివర్సిటీలో మా టీం చాలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తోంది. ఒక ఇండియా అనో లేదా తెలుగు రాష్ట్రాలనో కాదు ఇక్కడ చదివే ప్రతి విద్యార్థికి (మెస్ తో సహా) మేం ఇంటి వాతావరణం కల్పిస్తున్నాం. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించటంతో పాటు భాషా పరంగా గానీ ... మరే ఇతర సమస్య వచ్చినా మేము ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరిచుకుంటూ ముందుకు వెళ్తున్నాం.



**భారత ప్రభుత్వం, అలాగే s కిర్గిజిస్థాన్ ప్రభుత్వం నుంచి మీకు ఎలాంటి సపోర్ట్ ఉంది?**

మొదటి నుంచి మాకు రెండు ప్రభుత్వాలు సపోర్ట్‌గానే ఉన్నాయి. కిర్గిస్ఎడ్యుకేషన్ సిస్టమ్ ని ప్రపంచానికి పరిచయం చేయడం అనే కొత్త ఆలోచనకు మేం రూపకల్పన చేశాం కాబట్టి కిర్గిస్థాన్ ప్రభుత్వం సపోర్ట్ గానే ఉంది. మన దేశం విషయానికి వస్తే, ఫారిన్ ఎడ్యుకేషన్ సిస్టమ్ ని, ఫారిన్ స్టూడెంట్స్ ని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అనుమతిస్తుందా? లేదా అనేది మాకు మొదట్లో డౌట్ ఉండేది. ఒకవేళ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అనుమతించకపోతే పిల్లల భవిష్యత్తు ఏంటి? తల్లిదండ్రులకు ఏమని సమాధానం చెప్పాలి? ఇలా ఎన్నో ఆలోచనలు...అయితే 2008 నుంచి ఇండియన్ గవర్నమెంట్ అంతకు ముందున్న రెగ్యులేషన్స్ సడలించి...మాడిగ్రీ ని కూడా పరిగణలోకి తీసుకుం టుంది. అలా రెండు ప్రభుత్వాల నుంచి కూడా మాకు మంచి సపోర్ట్ ఉంది.

**ఇక్కడ మన జనాభాకి తగినన్ని మెడికల్ కాలేజీ లు లేవు. మీరు కిర్గిజిస్థాన్ లో పెట్టినట్టే ఇండియా లో కూడా మెడికల్ కాలేజీ పెట్టవచ్చు కదా?**

నిజమేనండి. ఖచ్చితంగా పెట్టవచ్చు. కానీ ఇక్కడికి అక్కడికీ తేడా ఏంటంటే కిర్గిజిస్థాన్ లో మెడికల్ కాలేజీలో చదవాలంటే అనుబంధ ఆసుపత్రి అవసరం లేదు. ఇండియా కన్నా అక్కడ ఎక్కువ మెడికల్ కాలేజీ లు ఉండడానికి కారణం అదే. వాళ్ళకి సొంత ఆస్పత్రి ఉండాల్సిన అవసరం లేదు. అసలైతే స్టూడెంట్స్ సం ఖ్యను బట్టి ఎన్ని పడకల ఆస్పత్రి ఉండాలి అనే ఒక రెగ్యులేషన్ ఉంది. కానీ గత ఐదేళ్లుగా మన ఇండియాలో కూడా ఈ కండిషన్ మార్చారు. ప్రభుత్వ ఆసుపత్రులతో టై అప్ కుదుర్చుకుంటున్నారు. మేం కాలేజీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసుకున్న తర్వాత, 2003 మొదట్లో హాస్పిటల్స్ లేనప్పుడు అక్కడున్న డిఫరెంట్ హాస్పిటల్స్‌తో అగ్రిమెంట్ చేసుకునే వాళ్ళం. హాస్పిటల్ లో ఒక రూమ్ ఇచ్చేవాళ్ళు. మేం అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ఏర్ప రచుకునేవాళ్ళం. దాంతో పిల్లలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రాక్టికల్స్‌కి వెళ్లగలిగేవారు. అక్కడి జనాభా చాలా తక్కువ. అయినప్పటికీ మెడికల్ విద్యకు అక్కడ ఎంతో ప్రాధాన్యత ఉంది.

ఇండియా లో పెట్టడానికి మాకు సమస్య ఏమీ లేదు. కాకపోతే నేను రష్యాలో చదివాను కాబట్టి నాకు అన్ని రకాలుగా ఆ ప్రాంతంతో సంబంధం ఉంది కాబట్టి ముందుగా అక్కడ ప్రారం భించాం. ఇక్కడ కాలేజీ పెట్టాలంటే ముందు కొంత నెట్‌వర్క్ ని మేం డెవలప్ చేసుకోవాల్సి ఉంది . అది అంత కష్టమైన పనేమీ కాదు. తప్పకుండా పెడతాం. కాకపోతే కొంత టైం పడుతుంది అంతే

**ఇక్కడ నుంచి వెళ్లిన భారతీయ విద్యార్థులకు అక్కడ ఎంత వరకు రక్షణ (సేఫ్టీ) ఉంటుంది?**

మీరు ఈ ప్రశ్నని 2003, 2004 లో అడిగితే... కొంచం ఆలోచించాల్సి వచ్చేదేమో . కానీ ఇప్పటికే 24 ఏళ్ల నుంచి మేము అక్కడ ఉంటున్నాం. మా కాలేజీల్లో దాదాపు ఐదు నుంచి ఆరు వేల విద్యార్థులు ఎంబీబీఎస్ గ్రాడ్యుయే షన్ పూర్తి చేశారు. అందులో దాదాపు సగం మంది అమ్మాయిలు న్నారు. అలాగే దాదాపు 30% మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ నుంచి ఉన్నారు.

చాలా మంది అక్కడే పోస్ట్‌గ్రాడ్యుయేట్ కూడా చేశారు. మీరు కూడా అక్కడికి వెళ్లి వచ్చారు. చూసే ఉంటారు. అక్కడ రాత్రిపూట ఎవరైనా భయం లేకుండా తిరగవచ్చు. నేరాల సంఖ్య చాలా తక్కువ. అమ్మాయిలకు రక్షణ ఎక్కువ. భాషా పరమైన ఇబ్బడులు కూడా ఏమీ ఉండవు. ఎందుకంటే ఇక్కడికి వచ్చిన విద్యార్థులు 3, 4 భాషలలో మాట్లాడగలరు. ఇంతకు ముందు తల్లి దండ్రులు ఆలోచించే వాళ్ళు పిల్లలు ఎలా ఉంటారు అని. కానీ అక్కడి వాతావరణం, మిగతా మా సౌకర్యాలు చూసిన తరువాత పిల్లని ధైర్యంగా మా దగ్గరకు పంపిస్తున్నారు. వచ్చే వారిలో కేవలం తెలుగు వారే కాదు. అన్నీ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులూ ఉన్నారు. 2004 నుంచి 2010 వరకు రాజస్థాన్ నుంచి 100 మంది పిల్లలు వచ్చారంటే 80 మంది అబ్బాయిలు, 20 మంది ఆడ పిల్లలు ఉండేవారు. పరిస్థితి ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. 60 శాతం మంది అమ్మాయిలు, 40 శాతం మంది అబ్బాయిలు ఉన్నారు. ఆంధ్ర నుంచి కూడా అంతే 40 శాతం మంది అబ్బాయిలు వస్తే, 60 శాతం మంది అమ్మాయిలు ఉంటున్నారు. సో తల్లి దండ్రులు పిల్లలని చదువుకోసం ఇక్కడికి ధైర్యం గా పంపవచ్చు.

**మీరు సంస్థని ఇంత విజయవంతంగా నడిపిస్తున్నారు అంటే కుటుంబ సహకారం తప్పకుండా ఉండి ఉంటుంది. ఆ వివరాలు చెప్పండి?**

మీరన్నది నిజమే! ఇంట్లో వాళ్ళ సహకారం లేనిది ఇవన్ని చేయడం సాధ్యం కాదు . కుటుంబ సభ్యులు సంతోషంగా ఉంటే మనం ఏదైనా చేయగలం. నా సహచరి , పిల్లలు మా అమ్మానాన్నలు అందరూ. మాదంతా ఒక టీమ్‌వర్క్ అన్నమాట. నా wife కూడా 2003 నుంచి (పెళ్ళి అయినప్పట్నుంచి) అక్కడే క్యాంపస్‌లో ఉండి అమ్మాయిలని చూసుకోవడం, వాళ్ళకు కావాల్సినవి సమకూర్చడం... అలా 2008 వరకు పూర్తిగా క్యాంపస్‌లోనే ఉండి అన్నీ చూసుకునే వాళ్ళం మేము. మా ఇన్స్టిట్యూట్ అన్ని దేశాలు, అన్ని ప్రాంతాల్లో విస్తరించడం వల్ల ఇప్పుడు కుదరటం లేదు తనకి. మేము లేనప్పటికీ ప్రతి campusలో కూడా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూసుకునే ఒక స్ట్రాంగ్ టీమ్ ని మేం ఏర్పరుచుకున్నాం.

**ఇప్పుడు మెడిసిన్‌లో చేరాలనుకుంటున్న పిల్లలకు మీరు ఏం చెపుతారు?**

పిల్లలు డాక్టర్ చదవాలనుకున్నా చదివించే స్తోమతలేని మధ్య తరగతి కుటుంబాలు ఎన్నో... ఉన్న ఆస్తులను అమ్ముకుని పిల్లల్ని చదివించాలను కుంటున్న తల్లి దండ్రులు కూడా ఎంత మందో ...అవన్నీ చూసే నేను ఈ రంగంలోకి రావాలని నిర్ణయించుకున్నాను. నన్ను డాక్టర్ గా చూడాలనుకున్న మా అమ్మానాన్నల కోరికను తీర్చటంతో పాటు, ఒక సంస్థను కూడా ఏర్పాటు చేసి ఈరోజు ఎంతో మంది డాక్టర్స్‌ని తయారుస్తున్నాను. అది నాకు సంతోషం కలిగించే విషయం. ఒక ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధమవండి. తప్పకుండా అనుకున్నలక్ష్యాన్ని చేరుకుంటారు. ఇక ప్రతిభ ఉండి డబ్బు కట్టలేని విద్యార్థులకు, నీట్‌లో మంచి ర్యాంకు వచ్చి, చదవాలనే ఆసక్తి ఉన్న పిల్లలకు, ప్రత్యేకించి ఆడపిల్లలకు మేం తప్పకుండా సపోర్ట్ చేస్తాం. ఏది ఏమైనా పిల్లలకి మంచి వైద్య విద్యను అందించాలన్నదే మా కోరిక.

**చాలా సంతోషమండీ! ధన్యవాదాలు!**

పింగళి ప్రమీల
స్వతంత్ర పాత్రికేయురాలు
94945 41268



సూర్య



### అవాంఛనీయ సంఘటనలు జరగకుండా

# పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా అని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీలోని మొబైల్ డిపాజిట్ సెంటర్ ఏర్పాటు పనులను పరిశీలించి, కంట్రోల్ రూం లో స్ట్రాంగ్ రూమ్ లైవ్ ఫీడ్ ను పరిశీలించిన అనంతరం ఈవిఎమ్ యంత్రాలను భద్రపరచిన లైబ్రరీ బ్లాక్ ను, కౌంటింగ్ రూమ్ ను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా రాయలసీమ యూనివర్సిటీ లో ఏర్పాటు చేస్తున్న మొబైల్ డిపాజిట్ సెంటర్ ను పరిశీలిస్తూ కౌంటర్స్ ఏ విధంగా ఏర్పాటు చేయాలనే దాని మీద సంబంధిత అధికారులకు పలు సూచనలను ఇచ్చారు, ఇంకా చిన్న చిన్న పనులు ఏవైనా పెండింగ్ లో ఉంటే ఈరోజు సాయంత్రం నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం లైబ్రరీ బ్లాక్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించి ఎంట్రీ రిజిష్టర్ లో సంతకం చేశారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, టిడ్కో ఎస్ఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై విచారణ

### – సబ్ రిజిష్టర్ అధికార దుర్వినియోగం

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని సబ్ రిజిష్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సబ్ రిజిష్టర్ రాజశేఖర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని మంగళవారం విచారణ చేపట్టారు. వివరాల్లోకెళ్తే వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ గౌరవ లోకయుక్త చీఫ్ జస్టీస్ లక్ష్మీ లక్ష్మణరెడ్డి ఆదేశాల మేరకు ఆదోని సబ్ రిజిష్టర్ అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఫిర్యాదుపై జిల్లా రిజిష్టర్ నాగలింగేశ్వరరావు విచారణ చేపట్టారు. ఈ కేసులో ఫిర్యాదు దారుడైన బిజెపి ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ, కర్నూలు జిల్లా ఆదోని మండల పరిధిలోని



విచారణ చేపడుతున్న జిల్లా సబ్ రిజిష్టర్, అధికారులు

పర్వతాపురం గ్రామానికి చెందిన సర్వే నెం.134-4, 128-3 సంబంధించి విస్తీర్ణం 1.21 ఎకరాల భూమిలో కాటన్ అండ్ జన్నింగ్ పరిశ్రమ నడుస్తుందన్నారు. ఈ భూమి మార్కెట్ వ్యాల్యూయేషన్ రూ.2,92,82,000/-లు. ఈ భూమి రూ.12,10,000/-లకు ఆదోని సబ్ రిజిష్టర్ కార్యాలయంలో 04-05-2023వ తేదిన విక్రయ దస్తావేజు రిజిష్టర్ కాబడినది. రూ.కోట్లలో ఉన్న పరిశ్రమ స్థలం కేవలం 12,10,000/-లకు వ్యాల్యు కట్టి రిజిస్ట్రేషన్ చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం ఆదోని సబ్ రిజిష్టర్ గండి కొట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వలన రూ.లక్షలు సబ్‌రిజిష్టర్ ముడుపులుగా స్వీకరించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం జరిగిందని ఆరోపించారు. భూమిని అక్రమంగా రిజిష్టర్ చేసిన సబ్ రిజిష్టర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



పరిశ్రమ కొలతలు వేస్తున్న దృశ్యం

# పారదర్శకంగా ఓట్ల లెక్కింపు

### 4న జరిగే ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

### 14 టేబుళ్ళు, 19 రౌండ్లు

### 258 పోలింగ్ స్టేషన్లు, 2,74,465 మంది ఓటర్లు

**కర్నూల్‌నగరం, మేజర్‌న్యూస్ :** జిల్లా లో 7 అసెంబ్లీ నియోజక వర్గాల తో పాటు ఒక్క పార్లమెంట్ స్థానానికి ఈ నెల 13 న పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కర్నూల్ అసెంబ్లీ నియోజక వర్గానికి కుడా పోలింగ్ జరిగింది. ఈ నియోజవర్గంలో 2,74,465 ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 1,32,769 కాగా మహిళలు 1,41,665,ఇతరులు 31 మంది ఉన్నారు.అంత మంది ఓటర్ల కు గాను 258 పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేసారు. ఈ నెల 13 వ తే ది న జరిగిన పోలింగ్ లో 1,74,493 మంది ఓటర్లు తమ ఓటు హక్కు ను వినియో గించు కున్నారు. వారిలో పురుషులు 86,250 మంది కాగా మహిళలు 88,715 మంది ఇ తరులు 8 మంది ఉన్నారు.ఈ వీయం లను స్థానిక రాయలసీమ యూ నివర్సిటీ భద్ర పరిచారు. వచ్చే నెల 4 వ తే ది న జరిగే ఓట్ల లెక్కిపు కు సర్వం సిద్ధం చేసి నట్లు 137 కర్నూల్ అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, నగర కమీషనర్ భా ర్గ వ తేజ తెలిపారు. ఈ కౌంటింగ్ లో 14 టే బుళు, 19 రౌండ్ల లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను చేపడుతున్న ట్లు వెల్లడించారు. అంటే ఒక్కో క్క రౌండ్ లో 14 పోలింగ్ స్టేషన్ లను తీసుకొని ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను చే పట్టడం జరుగుతుంది. చివరి రౌండ్ లో కాస్త తక్కువ గా ఉంటాయి. ఇందులో ఒక ఏవిమ్ లెక్కింపు పూ ర్తి అయిన తర్వాత మరొక ఈవియం ను తీ సుకుంటా రు. వీలైనంత త్వ రగా ఖచ్చితమైన ఫ లి తా లను ప్రకటించేందుకు ఏ ర్పా ట్లు చేయటం జరుగుతుంది. కౌటింగ్ కేద్రం వద్ద 144 సెక్షన్ పెట్టి పాస్‌లు లేని సిబ్బందిని గుర్తించి పటిష్టమైన బందోబస్తును ఏ ర్పాటు చేయటం జరిందన్నారు.

### యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో

# ఋణమేళ



రుణ అంగీకార పత్రాలు అందజేస్తున్న నరసింహారావు

**కర్నూలు, మేజర్ న్యూస్ :** అతి తక్కువ వడ్డీరేటుతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు గృహ ,వాహన రుణాలతో పాటు ప్రీమియర్ ఎడ్యుకేషనల్ కాలేజెస్ లో చేరే విద్యార్థులకు రూ.40 లక్షల వరకు విద్యా రుణాలను ఎటువంటి సెక్యూరిటీ లేకుండా అందిస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కర్నూలు రీజినల్ హెడ్ పీ .నరసింహ రావు తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అశోక్ నగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా రిటైల్ లోన్ మేళాని ఆయన ప్రారంభించి లబ్ధిదారులకు రుణ అంగీకార పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ హెడ్ ఈ .సురేంద్ర గౌడ్, రిటైల్ లోన్ పాయింట్ హెడ్ శ్రీనాథ్ రెడ్డి , ఆశోక్ నగర్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ మరియు ఇతర బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

### కొలిచే వారికి కొంగు బంగారం

# మహా యోగి లక్ష్మమ్మవ్వ

- మహిమాన్వితురాలు మహాయోగి లక్ష్మమ్మవ్వ
- రేపు ఆదోనిలో అవ్వ 92వ వెండి రథోత్సవం



మహాయోగి లక్ష్మమ్మవ్వ

**ఆదోని, మేజర్‌న్యూస్ :** కొలిచే వారికి కొంగు బంగారంలా వరాలు ఇచ్చే భక్తుల తల్లి మహాయోగి లక్ష్మమ్మవ్వ విరాజల్లుతోంది. ఓ దళిత మహిళ తన మహిమలతో సమ సమాజం కోసం కృషి చేశారు. ఆమె అవదూతగా లక్షలాదిమంది నీరజనాలు అందుకుంటు న్నారు. ఆదోని పట్టణంలో గురువారం మధ్యాహ్నం 3గంటల నుండి పురవీధుల గుండా కొనసాగుతోంది. గురువారం అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అవ్వ బృందావనాన్ని, మూల విరాట్‌కు బెంగుళూరు నుంచి తెప్పించిన పూలతో అలంకరిస్తారు. మహా రథోత్సవాన్ని పురస్కరించుకొని ఆదోని పట్టణంలోని అవ్వ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

**అవ్వ చరిత్ర :** మహా యోగి లక్ష్మమ్మవ్వకు ఘన చరిత్ర ఉంది. ఆలూరు మండలం మూసానుపల్లె గ్రామానికి చెందిన దళిత దంపతులు మంగమ్మ, బండెప్పల రెండో కుమార్తె చిన్న లక్ష్మమ్మ. ఆమెకు యుక్త వయస్సు రాగానే కర్ణాటకలోని ఇబ్రామ్‌పురం గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి పెళ్ళి చేశారు. అయితే కారణ జన్మురాలైన లక్ష్మమ్మ సాధారణ మహిళగా జీవనం సాగించలేకపోయింది. సమ సమాజన స్థాపనకోసం పాటు ప్రేమ, దయ, దానం, ధర్మం, అధ్యాత్మికతను పాదు గొలిపేందుకు ఆమె నడుం భిగించారు. తాను ఆశించిన సమాజం ఆవిష్కరణ కోసం ఎన్నో మహిమలు ప్రదర్శిస్తూ, ఊరూరు తిరిగారు. ఎంతోమందిలో మార్పు తెస్తూ, ఆదోనికి చేరారు. తాను సంకల్పించిన సమాజం ఆవిష్కారానికి భీజం పడిందని తెలుసుకొన్న మహా సాద్విని 1933 మే 16వ తేదిన పర బ్రహ్మతో లీనమయ్యారు. తాము కోరిన కోర్కెలను తీర్చిన అవ్వ ఇక లేరని తెలుసుకొన్న లక్షలాది మంది భక్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆమె పరబ్రహ్మతో లీనమైన చోటే బృందావనం ఏర్పాటు చేశారు. కారుణ్యమూర్తి ఆయన అవ్వ పరబ్రహ్మతో లీనమైన రోజు వైశాఖ బహుళ సప్తమినాడు మహా రథోత్సవం నిర్వహిస్తున్నారు.



అవ్వ బృందావనం(సమాధి)

**భక్తుల సహాకారంతో వెండి రథం :** భక్తుల సహాకారంతో ఆలయ నిర్వాహకులు ఏళ్ల క్రితం వెండి రథం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఈ ర థంలోనే అవ్వను ఊరేగిస్తున్నారు. అవ్వ మూల విరాట్ ఉత్సవ విగ్రహంతోపాటు ఆలయంలోని అవ్వ గర్భగుడి బృందావనానికి కూడ వెండి తొడుగులు ఏర్పాటు చేశారు. పట్టణ ప్రముఖులు రాచోటి కుటుంబానికి చెందిన ఆలయానికి వంశ పారంపర్య ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే రాచోటి రామయ్య ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు.

**రథోత్సవం అగ్రభాగాన దళితులు :** అవ్వ రథోత్సవంలో ముసానుపల్లెకు చెందిన దళితులు అగ్రభాగాన కొనసాగుతారు. దళితులు రథోత్సవంలో అగ్రభాగాన ఉండడం అవ్వ సంకల్పంగా పేర్కొంటారు. దళిత ముత్తైదువులు కళశాలతో కొనసాగగా, పురుషులు కాషాయం జెండాలతో నడుస్తారు. ఉదయమే పల్లకోత్సవంతో మూసానుపల్లె నుంచి ఊరేగింపుగా వచ్చి ఆలయానికి చేరి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మూసానుపల్లెలో కూడ ఆలయ నిర్మాణం నిర్మించారు. అక్కడ కూడ మహాయోగి లక్ష్మమ్మవ్వ పూజలు అందుకుంటు న్నారు.



ముస్తాబు అవుతున్న అవ్వ వెండి రథోత్సవం

**రూ.కోటి తో అవ్వ మహా ద్వారం :** ఆదోని పట్టణంలోని ఆలూరు రోడ్డులో రూ.కోటితో అవ్వ మహా ద్వారాన్ని నిర్మించారు. పట్టణానికి మహద్వారం ఎంతో అందం తెచ్చి పెట్టింది. పట్టణానికి వచ్చే వారికి అవ్వ అహ్వానం పలుకుతున్నట్లు ఉందని పలువురు భక్తులు కొనియాడు తున్నారు.

**అవ్వ సంకల్పం మేరకు సామాజీక కార్యక్రమాలు**
**– రాచోటి రామయ్య అవ్వ ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త**

అవ్వ సంకల్పం మేరకు సామాజీక అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, భక్తులు కూడ అవ్వ సన్నిధిలో చేపట్టే కార్యక్రమాలకు తమవంతు సహాయ సహాకారాలు అందిస్తున్నారు. శుక్రవారం జరిగే మహా రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశాం. నీడ కోసం సేమియాన, దాహార్తి తీర్చేందుకు తాగునీరు ఏర్పాటు చేశారు. జిల్లా, నలు మూలల నుంచే కాకుండా తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి లక్షలాది మంది భక్తులు రథోత్సవంలో పాల్గొంటారన్నారు.